కర్నూలు | నంద్యాల
వార్త
27, ఆగస్టు, 2023 ఆదివారం పేజీలు 4

# విధుల పట్ల అలసత్వం....సిఆర్పీ, ఎంఇఓలపై కలెక్టరు అగ్రహాం



**నంద్యాల విద్య, ఆగష్టు 26, ప్రభాతవార్త:** బడిఈడు గల పిల్లల నమోదు జిఈఆర్ సర్వే డేటాను పర్యవేక్షిస్తు 54 మంది విద్యార్థులు బ్లాక్‌టిక్ ఉండడానికి కారణాలు ఏమిటని వేల్ఫేర్ అసిస్టెంటును ప్రశ్నించారు. గుర్తించిన పిల్లలకు చైల్డ్ ఐడి ఎందుకు లేదని సిఆర్పీ, ఎంఇఓలను ప్రశ్నించారు. వీళ్ల నీళ్ల నమలగా కలెక్టరు ఇద్దరిపై సీరియస్ అవుతూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్‌జిలాని సూమాన్ హెచ్చరించారు. శనివారం నంద్యాల మండలంలోని పెద్ద కొట్టాల గ్రామ సచివాలయాన్ని రైతు భరోసాకేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. డ్రాప్‌అవుట్ పిల్లలను పాఠశాలల్లో చేర్పించడంతో పాటు వికలాంగత్వ పిల ్లలను చైల్డ్ భవిత సెంటర్లలో చేర్పించాలన్నారు. డ్రాప్‌అవుట్‌ను ఓపెన్‌స్కూల్స్‌తో పాటు స్కిల్స్ డెవలప్‌మెంట్ శిక్షణలో చేర్పించాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అదేశించారు. బూత్‌స్థాయి అధికారులు ఇంటింటి ఓటరు జాబితాను పరిశీలించి ఒక ఇంటల్లో పదిమంది ఓటర్ల కన్నా ఎక్కువ ఉన్న గృహాలను గుర్తించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులు వేసిన ప్రతిపంటను ఈక్రాప్ బుక్కింగ్ చేయాలని అదేశించారు. ఎంతమంది రైతులు పంట సాగుచేసుకుం టున్నారు. ఏఏ పంటలు వేసుకుంటున్నారో ప్రశ్నించారు. ఆర్బికే పరిధిలో 250 ఎకరాలకు గాను 150 ఎకరాల్లో రైతులు మొక్కజొన్న వేశారని తెలిపారు. రసాయనిక ఎరువులు, బయోఫెస్టిసైడ్స్‌పై వచ్చిన ఫిర్యాదులను కలెక్టరు అరాతీశారు. సచివాలయంలో హాజరుపట్టికను పరిశీలించి స్పందనకు వచ్చిన రిజిస్టర్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# వరుణదేవా...కరుణించవా

- వర్షంకోసం రైతులు ప్రత్యేక పూజలు
- సుమారు 200 మంది రైతులు పాదయాత్ర
- ఎండిపోతున్న పత్తిపంట





**మంత్రాలయం,నందవరం,ఆగస్టు 26,ప్రభాతవార్త:** ఈ సంవత ్సరం ఖరీఫ్ సీజన్‌లో ఆశించిన స్థాయిలో వరా ్షలు కురవకపోవడంతో మండలంలోని రైతులందరూ దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.పొలంలో వేసిన విత్తనాలు మొలకెత్తినా సరిగ్గా మొక్క పెరిగే సమయంలో వరా ్షలు రాకపోవడంతో పెట్టిన పెట్టుబడి డబ్బులుసైతం రావంటూ మరోసారి రైతులకు తీవ్రనష్టం కలిగిందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇందులో భాగంగా మండల పరిధిలోని చిలకలడోణ గ్రామానికి చెందిన సుమారు 200 మంది రైతులు శనివారం వర ్షం కురవాలంటూ ప్రత్యేక పూజలు చేశారు.చిలకలడోణ గ్రామంనుండి కల్లుదేవకుంట గ్రామం మీదుగా మంత్రాలయంలోని తుంగభద్ర నదివరకు ఆ భగవంతుని నామస్మరణ చేస్తూ పాదయాత్ర చేశారు.బిందెలతో తుంగభద్ర నదినీటిని తీసుకెళ్ళిగ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సకాలంలో వరా ్షలు కురిపించి మానవ జీవకోటిని బ్రతికించాలని భగవంతున్ని వేడుకున్నారు. వరుణదేవా మమ్ము‌ను కరుణించవా అంటూ రైతులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

• వివరాలు 2లో

• వివరాలు 2లో



- ఉపాధ్యాయుల ఐక్యత లోపమే విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి కారణమా?
- లేదా విధుల్లో ఉన్న ఉపాధ్యాయుల నిర్లక్ష్యమే కారణమా?
- ఆత్మహత్యాయత్నానికి అసలు కారణమేమిటి?
- విచారణ చేపడుతున్న పోలీసులు

# మేడ మీద నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**చాగలమర్రి, ఆగస్టు26, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన చాగలమర్రిలోని కస్తూర్బా గురుకుల పాఠశాల విద్యార్థిని కస్తూర్బా గురుకుల పాఠశాల,కళాశాల మేడ మీద నుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది.కస్తూర్బా పాఠశాల,కళాశాల లెక్చరర్స్ ,కళాశాల విద్యార్థినిలు ఇచ్చిన సమాచారం మేరకు జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరం బైపీసీ గ్రూప్‌ను అభ్యసిస్తున్న విద్యార్థిని దీపిక విద్యను అభ్యసిస్తున్న క్రమంలో చదువులో వెనుకబడుతున్నానని మానసిక వేదనకు గురైందని దీంతో విద్యలో రాణించలేదనే బాధతో కస్తూర్బా కళాశాల రెండవ అంతస్తు పై నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని మేడ మీద నుంచి దూకే సమయంలో విద్యార్థులకు ఆత్మహత్య చేసుకుంటున్నానని దీపిక తెలియజేసిందని వెంటనే అక్కడ ఉన్న ఉపాధ్యాయులకు కూడా విద్యార్థులు తెలియజేసినట్లు తెలిసింది.



విద్యార్థిని దూకిన పాఠశాల మేడ

గ్రామస్థాయి నాయకులకు


# గన్ లైసెన్స్ ఇవ్వడమా?

- జిల్లా కలెక్టరు, ఎస్పీ స్పందించరా?
- రిలే దీక్షలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తాం
- పబ్లిసిటి కోసం పాకులాడే వైసీపీ నాయకులు....
  ఐదు రోజులుగా ధర్నాచేస్తున్న పట్టించుకోని వైనం
- మాజీ మంత్రి అఖీల ప్రియ



**నంద్యాల, ఆగష్టు 26, ప్రభాతవార్త:** అవినీతి అక్రమాలపై వార్తలు రాసి ప్రజలను చైతన్యవంతులను చేసే పాత్రికేయులపై దాడులు చేయడమే కాకుండా తిరిగి వారిపై అక్రమ కేసులు నమోదుచేయడం ఎంతవరకు సమంజసమని అధికారం ఉందన్న ఉద్దేశ్యంతో ఇలా చేయడం సబబు కాదని మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ పేర్కొన్నారు. జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద పాత్రికేయులు ఐదురోజులుగా రిలేనిరాహారదీక్షలుచేస్తున్న వారికి శనివారం సంఘీభావం తెలిపారు. దీక్షలుచేస్తున ్న వారికి పూలమాలలు వేసి అభినందించారు. వార్త విలేఖరి మధుపై రాజ్ న్యూస్ విలేఖరి మధుపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తీసివేయాలని ఏపీడబ్ల్యుజే అధ్వర్యంలో రిలేనిరాహారదీక్షలు చేస్తున్నారు. రాష్ట కమిటీ సభ్యులు ఖండేశ్యాంసుదర్‌లాల్, ప్రింట్ మీడియా అధ్యక్షులు మధుబాబు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబుతో పాటు ఆమెకు స్వాగతం పలికారు. దీక్షలో ఉస్మాన్‌బాష, నాగమణి, ఎలిజబేత్‌రాణి, నాగసుబ్బయ్య, భరత్‌కుమార్, సాల్మన్‌రాజు, మోసెస్ రాజు, శివకుమార్ నాయుడు, ఇమ్రాన్, ఉశేన్ బాష, పాల్గొన్నారు. ఈసందర ్భంగా మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పా చ క్రపాణిరెడ్డి మద్దతుతో ఆయన అనుచరులు దాడిచేసి కాలర్ ఎగిరేసి తిరుగుతుండడం సిగ్గుచేటు అన్నారు. వైయస్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గ్రామస్థాయి నాయకులకు ఇష్టారాజ్యంగా గన్‌లైసెన్స్ ఇవ్వడం అమానుషం అన్నారు. పాత్రికేయులపైనే ఇష్టారాజ్యంగా గన్‌తీసి అందరిముందు బయపెడితే ఇంతవరకు అటువంటి వ్యక్తులను ఎందుకు అరెస్టు చేయలేదని ఆమె నిలదీశారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి స్పందించి వీరారెడ్డి అతని అనుచరులను అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. స్పందించని పక్షంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనాయకుడు నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. దీక్షకు మద్దతుగా సిపిఐ ఎంఎల్ ఆర్ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్‌బిజెపి నాయకులు మేడా మురళీధర్ చంద్రశేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## తంగరడోనలో ప్రారంభమైన దశమి ఉత్సవాలు



**ఆస్పరి, ఆగస్టు 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో శ్రీ చింతలాముని, నల్లా ెండ్డి స్వాముల దశమి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామి వారి ఆలయంలో స్వామి వారికి ఆకుపూజ, పుష్పా భిషేకం,పంచామృ తాభిషేకం, మహామంగళారతితో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడురో జుల పాటు జరిగే దశమి ఉత్స వాలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ ఆలయ ధర్మకర్త పి పార్వతి ఆద్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. దశమి ఉత్స వాలకు కర్ణాటక,మహారాష్ట్ర,తమిళనాడుతో పాటు వివిద రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కలు తీర్చుకుంటారు. దశమి ఉత్స వాల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ వరప్రసాద్ ఆద్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. గ్రామపెద్దలు సీతారామిరెడ్డి,సర్పంచ్ శంకరమ్మ,వెంకన్న,పులికొం డ రంగన్న,మాబు,దస్తగిరి, మునిస్వామి,వెంకటేష్,రాజన్న పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ ప్రారంభం

- వక్ఫ్ ఆస్తుల పరిరక్షణలో సత్వర న్యాయం
- రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మరియు కర్నూలు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ బి.కృష్ణ మోహన్



**కర్నూలు, ఆగస్ట్ 26, ప్రభాతవార్త :** వక్ఫ్ ఆస్తుల పరిరక్షణలో ప్రజలకు సత్వర న్యాయం అందించేలా వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ పని చేయాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మరియు కర్నూలు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ బి.కృష్ణ మోహన్ పేర్కొన్నారు. శనివారం కర్నూలు నగరంలో ఏర్పాటు చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ ను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మరియు కర్నూలు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ బి.కృష్ణ మోహన్ ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి శ్రీనివాస రెడ్డి, కర్నూలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఎన్.శ్రీనివాస రావు , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ ఛైర్మన్ జి.భూపాల్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇంతియాజ్, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, కర్నూలు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో చారిత్రక ప్రాముఖ్యత కలిగిన కర్నూలులో రాష్ట్ర వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే కర్నూలులో లోకాయుక్త, హ్యూమన్ రైట్స్ కమిషన్, ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ వంటి సంస్థలు ఏర్పాటయ్యాయని, వీటికి అదనంగా అవసరం లో ఉన్న ప్రజలకు న్యాయం చేసేందుకు వక్ఫ్ బోర్డ్ ట్రిబ్యునల్ కూడా చేరిందన్నారు.. కేసుల పరిష్కా రంలో ట్రిబ్యునల్, సభ్యులకు బార్ మెంబర్స్ తగిన సహకారం అందించాలని ఆయన కోరారు..వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, సంబంధిత అంశాలలో సమర్థవంతంగా న్యాయం అందించాలన్నదే వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ అంతిమ లక్ష్యం అని, అందరి సహకారంతో ఈ లక్ష్యాన్ని సాధించాలని ఆయన పిలుపు నిచ్చారు.. రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కర్నూలులో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయాన్ని, లోకాయుక్త ను ఏర్పాటు చేశారని, ప్రస్తుతం రాష్ట్ర వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ కోర్టు ఏర్పాటు అయినందుకు జిల్లా వాసిగా సంతోషిస్తున్నానన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తొమ్మిదేళ్ల తర్వాత రాష్ట్ర వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ కోర్టు ఏర్పాటు కావడం గొప్ప విషయం అన్నారు.. న్యాయ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి వెన్నెముక అని, ఇక్కడే వివాదాలు పరిష్కరించబడతాయని, వారి నేపథ్యంతో సంబంధం లేకుండా అవసరమైన వారికి హక్కులు అందించబడతాయని పేర్కొన్నారు. కోర్టులకు మౌలిక సదుపాయాల విషయంలో గతంలో కంటే మెరుగ్గా ఉన్నామని తెలిపారు. కర్నూలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఎన్.శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత సెక్షన్ 83(1) ప్రకారం జిఓ నంబర్ 16 జారీ చేస్తూ కర్నూలు జిల్లాలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ కోర్టును ఏర్పాటు చేసి ఈరోజు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఈ ట్రిబ్యునల్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ జి.భూపాల్ రెడ్డి చైర్మన్ గా వ్యవహరిస్తారని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ మెంబర్ గా నాగేశ్వర రావు, అబ్దుల్ మజీద్ వ్యవహరిస్తారని అన్నారు. వక్ఫ్ చట్టం, 1995 నవంబర్ 22న అమలులోకి వచ్చిందని, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, స్టేట్ వక్ఫ్ సంస్థల బాధ్యతల గురించి ఆయన వివరించారు. జిల్లా కలెక్టర్ డా.జి.సృజన మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ట్రిబ్యునల్ జిల్లాలో ఏర్పాటు కావడం చాలా సంతోషం అని తెలిపారు. ఈ సంస్థ ద్వారా వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ లో పూర్తి న్యాయం జరగాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి/సీనియర్ సివిల్ జడ్జి సి.హెచ్. వెంకట నాగ శ్రీనివాస రావు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ సభ్యులు హాబీజ్ డా.అబ్దుల్ మస్జిద్, డి ఆర్ ఓ ఎస్.వి. నాగేశ్వరరావు, ఫ్యామిలీ కోర్టు జడ్జి ప్రతిభా దేవి, జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కళ్యాణి ,జిల్లా అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు..

# బాలనాగిరెడ్డి గెలుపును తిక్కారెడ్డి అడ్డుకోలేడు



**పెద్దకడబూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** హ్యాట్రిక్ ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి గెలుపును వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అడ్డుకోలేడని ప్రజల ఆదరాభిమానాలతో బాలనాగిరెడ్డి నాలుగవసారి ఎంఎల్ఏగా గెలవడం ఖాయమని వైసిపి యువనేత ప్రదీప్‌రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో ప్రభుత్వ అధికారులతో కలిసి గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సంక్షేమ పథకాలు అందనివారు ఉంటే ఆయా గ్రామాల సచివాలయాల్లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో వైసిపి బలంగా ఉందని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఏ ఒక్కరు ఇబ్బందులు పడడం లేదన్నారు.టిడిపి నాయకులు చెప్పే మాటలకు ప్రజలు మోసపోరని ప్రజలంతా బాలనాగిరెడ్డి వెంటే ఉన్నారని తిక్కారెడ్డి ఎన్ని జిమ్మిక్కులు చేసినా బాలనాగిరెడ్డి గెలుపును అడ్డుకోలేరన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు పురుషోత్తంరెడ్డి,రాంమోహన్‌రెడ్డి,ఎంపిడిఓ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు సర్పంచ్ ఇస్మాయేలు,వైస్ ఎంపిపి ఇర్ఫాన్ దేశాయ్,గజేంద్రరెడ్డి,నరేష్,శేర్‌ఖాన్,లక్ష్మణ్ణ,బసవరాజు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలు తన దృష్టికి తీసుకురావాలి

:- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



**కర్నూలు రూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త**

మండల పరిధిలోని గార్గేయపురం గ్రామంలో ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ గ్రామస్తులకు తెలిపారు. శనివారం గ్రామంలోని బోరు,కొళాయి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుధాకర్ హాజరై బోరును ప్రారంభించారు. అలాగే ఎంపిపి నిధులు రూ.10లక్షలతో సిసి రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ గార్గేయపురం గ్రామంలోని ఎస్సి,ఎస్టి కాలనీల నందు నెలకొన్న తాగునీటి సమస ్య ఉందని సర్పంచ్ ఏసేపు,ఎంపిటిసి జ్యోతిలతలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందని వెంటనే స్పందించి ఎమ్మెల్యే నిధులతో బోరు,పైప్‌లైన్ వేయించి తాగునీటి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. తమ కాలనీలో తాగునీటి సమస్య ఉందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌కు తెలిపిన వెంటనే సమస్యకు పరిష్కార మార్గం చూపడంతో ఎమ్మెల్యేకు కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెంకటేశ్వరమ్మ,జడ్పిటిసి ప్రసన్నకుమార్,వైస్ ఎంపిపి నెహెమ్యా,మాజీ మండల ఉపాధ్యక్షులు వాసు,సింగిల్‌విండో చైర్మన్ వినయ్‌కుమార్‌రెడ్డి,కౌశిక్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి,సురేష్,శివన్న,శివుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులల్లో రూ.18 కోట్ల, 16 లక్షలు

- సామాజిక తనిఖీ బహిరంగ సభ
- రూ.17,080లు రికవరీ
- బహిరంగ సభకు గైర్హాజరైన ప్రజాప్రతినిధులు



**ఆస్పరి, ఆగస్టు 26, ప్రభాతవార్త :** 2022-23 సంవత్సరానికి గాను రూ.8కోట్ల16లక్షల పనులు జరిగాయని ఈ 16వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సభను ఎంపిడిఓ రాణెమ్మ ఆద్వర్యంలో శనివారం ఆస్పరిలో స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా 2022-23 మద్యకాలంలో మండలంలోని 21గ్రామ పంచాయతీల్లో 2021-22,2022-23 ఆర్థిక సంవత్సరాల్లో వేతనాల కింద రూ.8కోట్ల 3లక్షలు,మెటీరియల్ కింద రూ.13లక్షలు మొత్తం రూ.8కోట్ల16లక్షలతో చేపట్టిన పనులపై గత వారం రోజుల నుంచి ఆయా గ్రామ పంచాయతీలలో సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా పంచాయతీల వారిగా డిఆర్‌పిలు పనుల వివరాలను ఖర్చయిన మొత్తాన్ని కూడా జిల్లా ఉన్నతాధికారులకు నివేదికను చదివి వినింపించారు. సామాజిక తనిఖీ బృందాలు పరిశీలించి గుర్తించిన అవకతవకలపై చర్చించారు. ఈ తనిఖీల్లో రూ.17,080లు అవినీతిని గుర్తించి రికవరీ కింద జరిమానా కట్టించారు. అనంతరం డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి,అడిషనల్ పిడీ సలీంభాషలు ఉపాధి హామీ పథకం సిబ్బందికి పలు సూచనలు,సలహాలను తెలియపరిచారు. ఉపాధి పనులను సక్రమంగా గుర్తించి కూలీలకు పనులు కల్పించి నాణ్యతగా చేయించాలన్నారు. సకాలంలో కూలీలకు డబ్బులు చెల్లించాలన్నారు. భూగర్భజలాలు నిల్వ ఉండే విధంగా రైతులకు ఉపయోగపడే పనులను చేపట్టాలని ఉపాధి సిబ్బందికి సూచించారు. ఈ బహిరంగ సభలో జిల్లా అంబుడ్స్‌మెన్ చంద్రశేఖర్,ఏపిడి పక్కీరప్ప,ఎస్ఆర్‌పి మల్లికార్జున,ఏపిఓ కళ్యాణ్ చక్రవర్తి,ఈసి నాగమునికుమార్, డిఆర్‌పిలు,టిఏలు,ఎఫ్ఏలు,సర్పంచ్‌లు లతాశ్రీ, అంజినేయ,పెద్దిరెడ్డి, ఎంపిటిసిలు శ్రీరాములు,రైతులు పాల్గొన్నారు.

# వరుణదేవా...కరుణించవా

(మొదటి పేజీ తరువాయి)

**నందవరం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** 2023 ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగుచేసిన వివిధ రకాల పంటలు పత్తి, కొర్ర, సజ్జ, మిరప తదితర పంటలు సకాలంలో వర్షాలు కరువకపోవడం వల్ల పంటలన్ని ఎండిపోతున్నట్లు మండలంలోని రైతులు అందోళన చెందుతున్నారు. కొద్దిపాటి వర్షాలు అక్కడక్కడ కురియడంతో జూన్ మాసంలో మరియు జూలై మాసంలో వివిధ రకాల పంటలు సాగుచేశారు. కానీ అప్పటి నుంచి ఇప్పటి వరకు సక్రమంగా వర్షాలు కురువకపోవడం వల్ల రైతులు సాగుచేసిన పంటలన్ని కూడ ఎండిపోతున్నాయి. ప్రతి సంవత్సరం ఏదోఒక రకంగా అతివృష్టికానీ అనావృష్టి కానీ సంభవించి రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్లు మండల రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో వర్షాలు కురిసి వుంటే సెప్టెంబరు చివరగా పత్తిపంటలు కోతవకు వచ్చేవి. కానీ వర్షాలు లేకపోవడం వల్ల పంటలు ఎండిపోయాయని రైతులు వాపోయారు. అక్కడక్కడ బోరుబావులున్నా రైతులు కొద్దివరకు మిరప, పత్తిపంటలను సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నారని, కానీ వర్షాధారాపై ఆధారపడిన రైతులు ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగుచేసుకోగా వర్షాలు కురువకపోవడంతో పంటలు ఎండిపోయాయని ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చొరవతీసకొని నష్టపోయిన రైతులను అదుకోవాలని, పంట నష్టపరిహారం విడుదల చేయాలని మండలంలోని రైతులు కోరుతున్నారు.

## ఈ టిఫా స్కానింగ్ వల్ల గర్భవతుల్లో ఉన్న శిశువు పెరుగుదల, అవయవాలు గుర్తించుట

**కర్నూలు అర్బన్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** గర్భవతులు 18 వారంలో నుండి 22 వారంల వరకు ఉన్న ప్రమాదకర గర్భవతులను గర్తించి వారికి ఈ టిఫా స్కానింగ్ చేయుట వల లోపల ఉన్న శిశువు యొక్క పెరుగుదల అవయవ పరిస్థితులను గుర్తించుటకు ఈ స్కానింగ్ ఉపయోగపడుతుంది. ఈస్కానింగ్ ఆరోగ్యశ్రీ అనుమతి, ఉన్న ప్రైవేట్ స్కాన్ సెంటర్ల నందు తీయబడుతుంది. కావున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధకారులు ప్రమాదకర గర్భవతులను గుర్తించి వారిని ఈస్కాన్ సెంటర్లకు రిఫెరు చేయవలెను. ఎఎన్ఎం ఆశాలు ప్రమాదకర గర్భవతులను గుర్తించి వారికి ఈసదవకాశాన్ని వినియోగించుకోనుటకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి రామగిడ్డయ్య తెలిపారు.

## ఆలయానికి విరాళం ఇచ్చిన దాత



**నందవరం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నందవరంలో శ్రీశ్రీ మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయానికి రూ.1,16,000లు టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మాధవరావు దేశాయ్ విరాళం ఆలయ కమిటీకి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో మణికంఠ అయ్యప్ప స్వామిదేవాలయ నిర్మాణం పరిశీలించి రాతిశిల్పాలతో నిర్మిస్తున్నందుకు చాల సంతోషకరమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తిమ్మరాజు ఆలయ కమిటీ సభ్యులు భూపాల్ గౌడ్, భీమశంకర్ ఈరన్నగౌడ్, తెలుగు ఈరన్న గాండ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## మేడ మీద నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



(మొదటి పేజీ తరువాయి) ఈ విద్యార్థులు ఉపాధ్యాయులకు తెలియజేసినప్పటి కూడా ఉపాధ్యాయుల నిర్లక్ష్యమే కారణామా? ఐక్యత లోపమే కారణమా? ఆత్మహత్యయత్నానికి అసలు కారణం ఏమిటనే కోణంలో ఆళ్లగడ్డ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హనుమంతు నాయక్, ఎస్ఐ రమణయ్యలు సంఘటన స్థలానికి చేరుకుని అక్కడ ఉన్న ఉపాధ్యాయులు, విద్యార్థులతో సమగ్ర విచారణ చేపట్టారు. ప్రిన్సిపాల్‌ను వివరణ కోరగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో కొన్ని సబ్జెక్టులల్లో ఉత్తీర్ణత సాధించలేక నాకు చదువురాదని మనస్థాపానికి గురై మేడ మీద నుంచి దూకడానికి ప్రయత్నించిందని వారించడానికి వెళ్లిన సహ విద్యార్థినిలను కూడా లెక్కచేయకుండా పై నుండి దూకడం జరిగిందన్నారు. మరేమైనా కారణాలు ఉన్నాయా అని విద్యార్థినిలను అడిగి తెలుసుకుంటామన్నారు. గత పది రోజుల నుంచి దీపిక మానసికంగా బాధపడుతుందని చెబుతున్న ఉపాధ్యాయులు దీపిక తల్లిదండ్రులకు సమాచారం చేరవేయకపోవడం కూడా ఉపాధ్యాయుల తప్పిందం కూడా ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆత్మహత్య సంఘటన దీపిక తోటి విద్యార్థినిలకు ముందుగానే సమాచారం ఇచ్చి ఉంటుందని విద్యార్థినిలు కూడా ఉపాధ్యాయులకు చేరవేసినప్పటి కూడా ఇంత నిర్లక్ష్యం వహించడం ఆత్మహత్యాయత్నానికి తావిస్తుంది. కళాశాలలో సిబ్బంది మారినప్పటికి గ్రూపు రాజకీయాలతో విద్యార్థినిలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బందితోపాటు అక్కడ ఉన్నవారు అందరు సతమతమవుతున్నారు. సంబంధిత జిల్లా అధికారులుగాని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందిలో ఐక్యత తీసుకురాకపోతే మరిన్ని అనర్థాలకు తావిస్తుందని పలువురు భావిస్తున్నారు. ఇంత జరిగినప్పటికిని దీపిక ఆత్మహత్యయత్నం సంఘటన తల్లిదండ్రులకు ఆలస్యంగా చేరవేయడం పై పలువురు ప్రశ్నిస్తున్నారు. ముందుగానే తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేదికాదని పలువురు భావిస్తున్నారు.

## రోగులకు వైద్యం సక్రమంగా అందించండి - ఎంపిపి బుగ్గన



**బేతంచెర్ల, ఆగస్టు26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం ప్రాథమిక వైద్యశాలలో వైద్యాన్ని రోగులకు సక్రమంగా అందించాలని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం సర్పంచ్ గుమ్మగాళ్ల రాజు, మాజీ సర్పంచ్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపిడివో వెంగన్నలతో కలిసి ఆయన వైద్యశాలను సందర్శించారు. వైద్యసేవలు అందుతున్న తీరును రోగులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు వైద్యం అందించేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ వైద్యశాలలు సేవలు అందించాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష అని దీని పట్ల ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని ఆయన సూచించారు. వారితోపాటు వైద్యసిబ్బంది, గ్రామ ప్రజలు, వైసీపీ నాయకులు ఉన్నారు.

## సీతారామిరెడ్డికి అభినందనల వెల్లువ



**పెద్దకడబూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఎంఎల్ఏ బాలనాగారెడ్డి సోదరుడు ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వై.సీతారామిరెడ్డిని టిటిడిపాలక మండలి సభ్యులుగా ఎన్నిక కావడంపట్ల అభినందనలు వెల్లువెత్తాయి. శనివారం మండల వైసిపి నాయకులు పురుషోత్తంరెడ్డి, రాంమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శాలువా బోకేలు ఇచ్చి అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు సీతారామిరెడ్డి కలియుగ దైవంగా కొలిచే టిటిడి దేవస్థానానికి పాలక మండలి సభ్యులుగా ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇందుకు సహకరించిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, టిటిడి ఛైర్మెన్ భూమన కరుణాకర్‌రెడ్డికి రాంపురం రెడ్డి సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రవిచంద్రారెడ్డి, నవీన్‌రెడ్డి, శివారెడ్డి, గజేంద్రరడ్డి, జాము బ్రదర్స్, సర్పంచ్ రామాంజినేయులు, చంద్రశేఖర్, పూజారి ఈరన్న, ముక్కరన్న, అర్లప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 28న హుండీ లెక్కింపు

**బేతంచెర్ల, ఆగస్టు26, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి దేవస్థానానికి 91రోజులుగా వివిధ హుండీలల్లో భక్తులు సమర్పించిన ముడుపులు, కానుకలను ఈనెల 28న లెక్కించనున్నట్లు ఈవో పాండురంగారెడ్డి, ఛైర్మన్ బి.సీతారామచంద్రుడులు శనివారం తెలిపారు. మే 29 నుండి ఆగస్టు 27 వరకు భక్తులు శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామి, శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల హుండీల్లో సమర్పించిన కానుకలను దేవాదాయశాఖ అధికారులు, ధర్మకర్తలు, భక్తుల సమక్షంలో లెక్కించనున్నట్లు వారు తెలిపారు.

## ఘనంగా మాతృభాష దినోత్సవం



ఫోటోరైటప్:26బిపిఎల్04: ప్రముఖుల ఫోటోలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

**చాగలమర్రి, ఆగస్టు26, ప్రభాతవార్త:** మాతృభాష దినోత్సవాన్ని స్థానిక అజీమ్ బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. మాతృభాష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మరియు వకృత్వ పోటీలను నిర్వహించారు. అనంతరం మాతృభాష ప్రాధాన్యం గురించి, రచయితల మాధుర్యం గురించి తెలుగు పండితులు గౌస్, శ్రీనివాసులు కొనియాడారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అన్సర్ బాషా మాట్లాడుతూ కవులు సమాజ మనుగడకు దిక్సూచి లాంటివారని పేర్కొన్నారు. గిడుగు రామ్మూర్తి దగ్గర నుండి వీరేశలింగం పంతుల వరకు మాతృభాష కు ప్రాముఖ్యతను ఇచ్చినవారిలో మరెందరో మహానుభావులు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ప్రముఖుల చిత్రపటాలను ప్రదర్శించారు.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీరంగ ఎన్నిక



**హొళగుంద, ఆగస్టు 26, ప్రభాతవార్త :** కర్నూలులో ఎస్‌టియు భవనం నందు జరిగిన ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడుగా పి శ్రీరంగ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ కార్యకర్త నుండి మండల, తాలుక, జిల్లా స్థాయి వరకు తీసుకెళ్లిన ఏఐఎస్ఎఫ్‌కు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని తెలిపారు. విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నన్ను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా నూతన కార్యదర్శి షాబీర్ భాష, జిల్లా అధ్యక్షులు సోమన్నలకు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితికి, జిల్లా సమితి నాయకత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## గూడూరులో వర్షం కోసం ముస్లీంలు ప్రత్యేక ప్రార్థనలు



**గూడూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని ముస్లీంలు వర్షం కోసం శనివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముందుగా స్థానిక జామియా మసీదు నుంచి ముస్లీంలు అంతా కలిసి ఎమ్మిగనూరు రహదారిలోని దాల్మిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ ముస్లీంలు వర్షం కోసం ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీం పెద్దలు మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురియక పంటలు ఎండిపోతున్నాయని విచారం వ్యక్తం చేశారు. దీంతో ఈ ఏడాదిలో సాగు చేసిన రైతులకు వర్షాలు రాకపోవడంతో దిగాలు చెందుతున్నారని, అంతే గాక గ్రామాలలో తాగు నీటి వెతలు కూడా అధికమయ్యావని, వర్షాలు కురియక పోతే అన్నదాత కుంగి పోతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేవుడు కరిణించాలని కోరుతూ ఇక్కడి ముస్లీంలు ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థనలలో స్థానిక ముస్లీంలు ఖాజీ ఆఫీస్, హన్నీఫ్, నవాజ్, షబ్బీర్, ఆశాము, ఇసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మైల రామమద్దయ్య భౌతికకాయానికి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, ఆగస్టు26, ప్రభాతవార్త:** బేతంచెర్ల మండలంలోని గోర్లగుట్ట గ్రామానికి చెందిన మైల రామమద్దయ్య (61) ఆకస్మికంగా శుక్రవారం రాత్రి గుండెపోటుతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి శనివారం ఉదయం ఆ గ్రామానికి చేరుకుని మద్దయ్య భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే విధంగా మృతుని కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటామని బీసీ రాజారెడ్డి భరోసానిచ్చి వారికి ధైర్యంగా ఉండాలని తెలిపారు.

## వెంకటసుబ్బారెడ్డి మృతికి బీసీ ఇందిరారెడ్డి సంతాపం



**బనగానపల్లెరూరల్, ఆగస్టు26, ప్రభాతవార్త:** బననగానపల్లె మండలంలోని సాధుకొట్టం గ్రామానికి చెందిన సంగు శ్రీనివాసరెడ్డి తండ్రి సంగు పెద్ద వెంకటసుబ్బారెడ్డి(65) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి ఆ గ్రామానికి చేరుకుని వెంకటసుబ్బారెడ్డి భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఆటో బోల్తా మహిళ మృతి



**గోనెగండ్ల, ఆగస్టు 26, ప్రభాతవార్త :** గోనెగండ్ల గ్రామ శివారులో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎమ్మిగనూరుకు చెందిన జోగి నాగేంద్రమ్మ(48)అనే మహిళ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు, భాదితులు అందించిన సమాచారం మేరకు జోగి నాగేంద్రమ్మ ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి సిల్వర్ సామాన్లు అమ్మి జీవనం సాగించేది అయితే శనివారం వ్యాపారం నిమిత్తం గోనెగండ్లకు వచ్చేందుకు గుడికల్లుకు చెందిన ఆటోలో ఎమ్మిగనూరు నుంచి బయలుదేరింది. అదే ఆటోలో నలుగురు ప్రయాణికులు ఉన్నారు. ఆటో గోనెగండ్ల శివారులోకి రాగానే ఆటో అదుపుతప్పి రోడ్డుపక్కనున్న గుంతలో పడడంతో నాగేంద్రమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గోనెగండ్ల ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతిచెందింది. ఈ ప్రమాదంలో మరో నలుగురికి రక్తగాయాలయ్యాయి. పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆటోడ్రైవర్ అజాగ్రత్త కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని భాదితులు తెలిపారు. భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జీపు జాతను విజయ వంతము చేయండి

**కోవెలకుంట్ల అగస్టు 26, ప్రభాతవార్త :** ఈనెల 28,29 తేదిలో నిర్వహించతలపెట్టి జీపు జాతను విజయ వంతము చేయాలని నంద్యాల జిలాల ఎఐటియుసి అర్గనైజరు సెక్రటరీ శివాబాలకృష్ణ పిలుపు నిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ సిపిఐ పార్టి తలపెట్టిన బస్సు యాత్రకు అనుబందముగా ఈ నెల 28,29తేదిల్లో బనగానపల్లె ,అళ్లగడ్డ నియోజక వర్గాల్లో ఈ జాతన తలపెట్టామని చెప్పారు. ఉదయం 9గంటలకు పెట్రోలు బంకు నుండి ప్రారంబించిన జాతన అవుకు మీదుగా కొలిమిగుండ్లకు చేరుకుంటుందని చెప్పారు.



## ఓటర్ల వెరిఫికేషన్ పకడ్బందీగా చేపట్టాలి - ఈఆర్‌వో కామేశ్వరరావు



**బనగానపల్లె, ఆగస్టు26, ప్రభాతవార్త:** ఓటర్ వెరిఫికేషన్ పకడ్బందీగా చేపట్టాలని ఈఆర్‌వో కామేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ వెరిఫికేషన్ పై నియోజకవర్గస్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈఆర్‌వో కామేశ్వరరావు హాజరై తహసీల్దార్లకు, బీఎల్‌వోలకు, రెవెన్యూ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈఆర్‌వో కామేశ్వరరావు మాట్లాడుతూ ఇంటింటి ఓటర్ వెరిఫికేషన్‌లో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటరు లిస్టు రూపొందించాలని ఆయన పేర్కొన్నారు. అలాగే పట్టణంలో ఓటర్ సర్వే ఏవిధంగా జరుగుతుందని స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ యాదవ్, రిటర్నింగ్ ఆఫీసర్ కామేశ్వరరావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఇంటింటికి వెళ్లి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె తహసీల్దార్ వెంకటేశ్వర్లు, కోవెలకుంట్ల తహసీల్దార్ పుష్పావతి, కొలిమిగుండ్ల తహసీల్దార్ ఆల్ఫ్రెడ్, అవుకు తహసీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డి, ఆర్ఐ రాఘవేంద్ర, వీఆర్వోలు, బీఎల్‌వోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మదర్‌ధెరిస్సా జయంతి వేడుకలు



**ఆదోనిలీగల్, ఆగస్టు26, ప్రభాతవార్త ;** గొప్ప మానవతావాది మదర్‌థెరిస్సా అని ఆర్ఆర్ లేబర్ కాలనీ ఉన్నత పాఠశాల హెచ్ఎం వి.రమేష్‌నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక పాఠశాలలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలను కరస్పాండెంట్ దూద్‌బాషు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మదర్ థెరిస్సా చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. కోల్‌కత్తాలో మురికివాడలో జీవిస్తున్న అనాథలైన వారికి ఆమె సేవలు అందించిందన్నారు. మానవసేవే మాధవసేవ అని, ప్రతిఒక్కరికి సాయపడాలని పిలుపునిచ్చారన్నారు. ఆమె సేవలు మరువలేనివని కొనియాడారు. ఆమె అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గురురాజా, వీరచంద్రయాదవ్, రాజ్యలక్ష్మి, పద్మావతమ్మ, నగేష్, మధుసూదన్‌రావు, రాముడు, శ్రీరాములు, శ్రీనివాసులు, రామకృష్ణ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువిజ్ఞానకేంద్రం పరిశీలించిన జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ప్రకాష్



**పగిడ్యాల, ఆగస్టు 26,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని తెలుగు విజ్ఞానకేంద్రాన్ని శనివారం జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ప్రకాష్ పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు విజ్ఞానకేంద్రం నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. భవనం నిర్మించేందుకుగాను ఎపిడబ్ల్యూఈఐడీసి గ్రంథాలయ సంస్థ అప్పగించడం జరిగిందన్నారు. త్వరలోనే భవననిర్మాణం పనులు ప్రారంభించడం జరుగుతుందనీ జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ పాల్గొన్నారు.

## 28న గడప గడపకు మన ప్రభుత్వం

**తుగ్గలి,ఆగస్టు 26,ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాతన సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఈ నెల 28న సోమవారం ఉదయం 7గంటలకు, మద్యాహ్నం 4గంటలకు,29న మంగళవారం ఉదయం 7గంటలకు,మద్యాహ్నం 4గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఆ పార్టీ మండల కన్వీనర్ జిట్టా నాగేష్,సచివాలయ కన్వీనర్ హనుమంతు,రాతన మోహన్‌రెడ్డి,ఉమా మహేశ్వరరెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని వైసిపి కార్యకర్తలు,నాయకులు,సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు,ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

## అభాగ్యుల జీవితాల్లో వెలుగునింపిన మహోన్నత వ్యక్తి మధర్‌థెరిస్సా

**పత్తికొండ,ఆగస్టు 26,ప్రభాతవార్త :** ఎందరో అభాగ్యుల జీవితాల్లో వెలుగునింపిన మహోన్నత వ్యక్తి మధర్‌థెరిస్సా అని పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి అన్నారు. శనివారం మధర్‌థెరిస్సా జయంతి వేడుకలు పోచిమిరెడ్డి సేవాదళ్ కార్యాలయం నందు మధర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్లు లైట్ నాగరాజు,బోడా సావిత్రి,మాజీ ఎంపిటిసి గణపతి,బోడా శీను,సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## రీ-సర్వేలో రైతుల భూముల సమస్యలు పరిష్కరించుకోవాలి

:-తహాశిల్దార్ చంద్రశేఖర్



**మంత్రాలయం,ఆగస్టు 26,ప్రభాతవార్త:**నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ఉన్న రైతులు ప్రభుత్వం నిర్వహిస్తున్న రీ-సర్వే కార్యక్రమంలో తమ భూముల సమస్యలను పరిష్కరించుకోవాలని మండల తహాశిల్దార్ చంద్రశేఖర్ అన్నారు.శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో రీ-సర్వే కార్యక్రమంపై మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్యతో కలిసి రైతులకు ప్రత్యేక సమావేశం నిర్వహంచారు.ఈ సందర్భంగా తహాశిల్దార్ మాట్లాడుతూ మంత్రాలయంలో మొత్తం సుమారు 3700 ఎకరముల భూమి ఉన్నట్లు చెప్పారు.అదేవిధంగా 1600 ఎకరముల భూమి శ్రీ రాఘవేంద్రస్వామి మఠం భూమి ఉన్నట్లు తెలిపారు.సుమారు 900 ఎకరములు ప్రభుత్వ భూమి ఉన్నట్లు గుర్తించామన్నారు.మిగిలిన 1000 ఎకరముల భూమిని పట్టా భూమిగా రికార్డుల్లో ఉన్నట్లు పేర్కొన్నారు.కాబట్టి మంత్రాలయంలో సోమవారం నుండి ప్రారంభం కానున్న రీ-సర్వేలో ప్రతిరైతు పొలంవద్దకు వెళ్ళి మీపొలాల సమస్యలను అధికారులు దృష్టికి తెలిపి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ వాహిద్,విఆర్ఓ భీమన్నగౌడ్,వైస్ ఎంపిపి రాఘవేంద్ర,సర్వేయర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 28న కూరగాయల మార్కెట్ వేలం



**ఆస్పరి,ఆగస్టు 26,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆస్పరి మేజర్ గ్రామ పంచాయతీ కూరగాయల మార్కెట్‌ను ఈ నెల 28న బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు మేజర్ గ్రామ పంచాయతీ ఈఓ రామాంజనేయులు తెలిపారు. శనివారం స్థానిక సచివాలయం-1లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పత్తికొండ డివిజన్ పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు సర్పంచ్ మూలింటి రాధమ్మ ఆద్వర్యంలో కూరగాయల వేలంపాటను నిర్వహిస్తామన్నారు. ఈ వేలంపాటలో పాల్గొనే వారు రూ. 2లక్షలు డిపాజిట్ చేసి అలాగే రెవెన్యూ అధికారులతో సాల్‌వెన్స్ సర్టిఫికేట్ తీసుకురావాలన్నారు.

ఐటం నెం. 2

## నేషనల్ లోకా అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**నందికొట్కూరు,ఆగస్టు 26,ప్రభాతవార్త:** వచ్చే నెల 9వ తేదీన నిర్వహించే నేషనల్ లోకా అదాలత్‌ను కేసులను రాజీ ద్వారా పరిష్కారించుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని తెలిపారు. శనివారం నందికొట్కూరు మండల్ లీగల్ సర్వీసు కమిటీ కోర్టు ఆవరణంలో సదస్సు నిర్వహించారు. ఈసంధర్భంగా జడ్జి మాట్లాడుతు స్పెషెల్ ఇన్ ఫోర్స్‌మెంట్ భ్యూరో పోలీసులు కేసులు ఏమైన ఉంటే రాజీ పరుచుకోవచ్చునని, ఖర్చు లేకుండా రాజీతో చేసుకోవచ్చునని తెలిపారు. అలాగే కోర్టు ఆవరణంలో ప్రతి రోజు జరిగే ఫ్రీలీగల్ సర్వీస్‌ను సద్వినియోగం చేసుకోవాలని జడ్జి సూచించారు.



## ఘనంగా అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

**కోవెలకుంట్ల,అగస్టు 26,ప్రభాతవార్త**

కోవెలకుంట్ల పట్టణంలోని బనగానపల్లె మలుపు వద్ద అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు.గత మూడు రోజులుగా హోమం తదితర కార్యక్రమాలు అనంతరము శనివారము మద్యహ్నాము క్రేన్ సహాయంతో పూకి ఎత్తి దిమ్మెపై కూర్చోబెట్టి పూజలు చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచు జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి కాటసానిఓబుళరెడ్డి కాటసాని తిరుపాల్‌రెడ్డి కర్ర తనయుడి అలాగే పురప్రముఖులు పాల్గొన్ని స్వామికి పూజలు చేశారు.

## లక్ష్మాపురంలో భవిషత్తు గ్యారంటీ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



**పగిడ్యాల, ఆగస్టు 26,ప్రభాతవార్త :** మండల పరిధిలోని లక్ష్మాపురంలో శనివారం భవిషత్తు గ్యారంటీ ఇంటింటికి తెలుగుదేశం నినాదంతో కార్యాక్రమం నిర్వహించారు. నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జ్‌మాంద్ర శివానందరెడ్డి,టిడిపి మాజీ జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి ఆదేశాలమేరకు రాష్ట్రఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జయసూర్య, నంద్యాల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు మద్దిలేటిగౌడు, మాజీ ఉసర్పంచ్ కుమ్మరి గోవిందు, సిఎం సమీన్, శాలు, నాగార్జున, తిరుపాలు, నాగేశ్వరావు, యేసు, అంజి, శిలాడి, రహమతుల్లా, రాజమణి, నరసింహుడు, పాలమర్రి నాగరాజు,పగడం శేఖర్,టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో ఒంగోలు జిల్లా వ్యవసాయాధికారి



**మంత్రాలయం,ఆగస్టు 26,ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామిదర్శనార్థమై ఒంగోలు జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసులు శనివారం కుటుంబ సమేతంగా మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్దంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నర సింహమర్తి,ఏఈఓ నరసింహులు తదితరులు ఉన్నారు.

## మహిళలకు ప్రోత్సాహం అందిస్తున్న పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి



**పత్తికొండ,ఆగస్టు 26,ప్రభాతవార్త :** పోచిమిరెడ్డి సేవాదళ్ సంస్థ ద్వారా పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి మహిళలకు ఎంతో ప్రోత్సాహం అందిస్తున్నారని వార్డుమెంబర్లు బోడ సావిత్రి,లైట్ నాగరాజు,మాజీ ఎంపిటిసి గణపతి,బోడా శీనులు తెలిపారు. శనివారం జాతీయ మహిళా సమానత్వ దినోత్సవం సందర్భంగా పట్టణంలో స్థానిక పోచిమిరెడ్డి సేవాదళ్ కార్యాలయం నందు కుట్టుశిక్షణ తీసుకుంటున్న మహిళలు సంతోషంగా కేక్‌కట్ చేసి ఒకరినొకరు పంచుకున్నారు. స్త్రీల భాగస్వామ్యంతోనే సమాజ అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. ఇందుకు పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి సహకారం అందిస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్‌కు చేరిన అక్రమ కొళాయి కనెక్షన్ పంచాయితీ



**నందికొట్కూరు,ఆగస్టు 26,ప్రభాతవార్త:** ప్రజలకు నీటి కష్టాలు తీర్చేందుకు జి.ఎల్.ఎస్.ఆర్.ట్యాంక్‌లు ఏర్పాటు చేసి వాటికి మోటర్ ద్వారా నీటిని మున్సిపాల్టి వారు సరఫరా చేస్తున్నారు. పట్టణంలోని అల్లూరు రోడ్డు కాలనీలో ఉన్న ప్రభుత్వ జి.ఎల్.ఎస్.ఆర్. ట్యాంక్ నుండి ఓ వ్యక్తి అక్రమంగా కనెక్షన్ తీసుకొని తన ఇంటి మోటారు ద్వారా నీటిని వాడు కోవడం ద్వారా మాకు నీరు రావడంలేదని తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీలోని వారు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు పరిశీలించి ఎలాంటి నిర్ణయం చెప్పక పోవడంతో అక్రమ కనెక్షన్‌దారుడు నాపై ఫిర్యాదు చేస్తారా అంటు దౌర్జన్యానికి దిగడంతో కొంత గొడవ జరిగి పంచాయితీ పోలీసు స్టేషన్‌కు చేరింది. లోకేశ్వర్‌రెడ్డి అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లుగా తెలిసింది.

## పెండింగ్‌లో ఉన్న నాడు-నేడు పనులను త్వరగా పూర్తి చేయాలి

**పత్తికొండ,ఆగస్టు 26,ప్రభాతవార్త :** మండలంలో ఉన్న పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న నాడు-నేడు పనులను త్వరగా పూర్తి చేయాలని డిఈ లక్ష్మీనారాయణ ఆదేశించారు. శనివారం స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు-నేడు పనులు మండలంలో 27 పాఠశాలల్లో జరుగుతున్నాయని పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 31వ తేదీలోపు పనులు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఏదైన పాఠశాలల్లో నిధులు లేని పక్షంలో నిధులు ఉన్న పాఠశాలల నుండి తీసుకోవాలన్నారు. ఎవరైనా పనులు చేయకపోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సమావేశానికి హాజరైన మండల ప్రధానోపాధ్యాయులు నిధులు లేవని పనులు ఎలా చేయాలని అధికారులను అడుగగా తెలియక అయోమయంలో ప్రధానోపాధ్యాయులు గుసగుసలాడుకుంటూ వెళ్లిపోయారు. ఈ సమావేశంలో ఎంఈఓ మస్తాన్‌వలి,ఏఈ అంజాద్‌భాష,హెచ్‌ఎంలు పాల్గొన్నారు.



## జగనన్న ప్రభుత్వంలో అన్నివర్గాలకు సంక్షేమపథకాలు-ఎం.పి.పి బొమ్మన సరళారవిరెడ్డి

--మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదు..

--సమస్యలను లేవనెత్తిన మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన్న



**వెల్దుర్తి,ఆగస్టు26,ప్రభాతవార్త :** ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న) ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమపథకాలు అందుతున్నాయని మండలపరిషత్ అధ్యక్షురాలు(ఎంపిపి)బొమ్మన సరళారవిరెడ్డి అన్నారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమావేశ భవనంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.అన్నిశాఖల అధికారులు వారి శాఖల తరపున ప్రజలకు ఉపయోగపడే వాటి గురించి ప్రజాప్రతినిధులకు వివరించారు.జగనన్న కాలనీ,త్రాగునీరు,జలకళ,హౌసింగ్‌బిల్లుల చెల్లింపులతో పాటు పలు సమస్యలపై సమావేశంలో మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన్న మాట్లాడారు.ఇందుకు సంబంధిత అధికారులు సమస్యలను పరిష్కరిస్తామని వివరించారు.అదేవిధంగా ప్రతి 3 నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు కొందరు హాజరుకాకపోవడంపై జిల్లాకలెక్టర్‌కు మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసి ఫిర్యాదు చేయనున్నట్లు ఎంపిడిఓ శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,మండల జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,వైఎస్ ఎంపిపిలు బత్తిన రాజేశ్వరి,రంగడు,వెల్దుర్తి సర్పంచ్ ముత్యాల శైలజ,తహాశీల్దార్ శివరాముడు,ఎంపిడిఓ శ్రీనివాసరావు,పిఆర్ ఏఇ సురేంద్రరెడ్డి,ఏఓ అక్బర్‌బాష,ఇఓఆర్డీ నరసింహులు, ఎంఇఓలు ఇందిర,రమేష్‌లు,ఏపిఓ రాజునాయక్,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరస్వతమ్మ,హౌసింగ్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ హనుమన్న,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మూలనక్షత్రం సందర్భంగా కొలనుభారతి క్షేత్రంలో ప్రత్యేక పూజలు



**కొత్తపల్లి, ఆగష్టు26,ప్రభాతవార్త ;** నల్లమల్ల అటవీ ప్రాతంలో వెలసిన కొలనుభారతిలో క్షేత్రంలో శనివారం నిజశ్రావణమాసం దశమిది మూలానక్షత్రం సందర్భంగా ఆలయ అర్చకులు జి.శ్రీనివాసశర్మ ,చక్ర పాణిశర్మ,రాఘవేంద్రశర్మ కొలనుభారతి అమ్మవారికి పంచసూక్త ములతో ఛారుఘోషిని నదీజలాలతో అభిషేకము,కుంకుమార్చన, పుష్పార్చన,మంగళహారతులు వంటి ప్రత్యేకపూజలు నిర్వహించారు. భక్తులు దూరప్రాంతలనుంచి కొలనుభారతి అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించుకుని కాయ,కర్పూరము సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న సప్తశివాలయలను దర్శించుకున్నారు. అనంతరం ఆలయఅర్చకుల ఆధ్వర్యంలో 50మంది చిన్నారులకు వారి తల్లిదండ్రులు అక్షరాభ్యాసాలు చేయించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బ ంది పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి



**ప్యాపిలి ఆగస్టు26(ప్రభాతవార్త):** గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ప్యాపిలి సిఐ జి.సుధాకర్‌రెడ్డి కోరారు. ప్యాపిలి సిఐగా పని చేస్తున్న శ్రీరాములును నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీ చేయగా ఆయన స్థానంలో నందికోట్కూర్ రూరల్ సిఐగా పని చేస్తున్న జి.సుధాకర్‌రెడ్డిని ప్యాపిలి సిఐగా ఉన్నతాధికారులు బదిలీ చేశారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో శనివారం బాద్యతలను స్వీకరించిన ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అపరిచిత వ్యక్తుల సంచారంపై సమాచారాన్ని అందించాలని కోరారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్కిల్ పరిధిలో మట్కా, గంజాయి, నాటుసారా, పేకాటను నివారించడానికి కృషి చేస్తామన్నారు. గ్రామాలలో ప్రజలు చిన్న సమస్యలను పెద్దవిగా చేసుకుని ఘర్షణలకు పాల్పడి జీవితాలను జైలు పాలు చేసుకోవద్దని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని కోరారు. ప్యాపిలి సిఐగా బాధ్యతలను స్వీకరించిన జి.సుధాకర్‌రెడ్డిని పోలీసు సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## మహ గణపతి విగ్రహ ప్రతిష్ఠ



**ప్యాపిలి ఆగస్టు26(ప్రభాతవార్త):** ప్యాపిలి పట్టణంలోని కిందిగేరిలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం శిఖరకలశ స్థాపన, మహగణపతి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా గణపతిపూజ, పుణ్యావాచన, నవగ్రహ, వాస్తుపురష, ఉమా మహేశ్వర పూజ, హోమంను నిర వ్హహించారు. బ్రహ్మముహుర్తంలో పూజను వేదపండితులు ప్రారంభించి కలశస్థాపన చేశారు. కలశస్థాపన కార్యక్రమానికి వచ్చిన భక్తులకు తీర ్థప్రసాదాలను అందించారు. కలశస్థాపన, మహగణపతి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అర్చకులు కంచి నరేష్‌కుమార్, కంచి రాంప్రతాప్‌స్వామిలు నిర్వహించారు.

## రెడ్ల ఘన చరిత్ర పుస్తక ఆవిష్కరణ



**మిడుతూరు, ఆగస్టు26, ప్రభాతవార్త ;** రెడ్ల ఘన చరిత్ర పుస్తకాన్ని శనివారం నంద్యాల జిల్లా రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మె ంట్ సొసైటీ, రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో అధ్యక్షులు డాక్టర్ వీరం మురళీధర్‌రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ మేరకు మిడుతూరులోని అచలపీఠం, ఆశ్రమం పూర్ణానంద రాజయోగి లక్ష్మీనారాయణ, అచల పూర్ణానంద రాజయోగిని పోరెడ్డి లక్ష్మీదేవమ్మ, గురువుల సమక్షంలో ఆవిష్కరించారు. ఇందులో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆర్‌సీడీఎస్ సంస్థ సభ్యులు, వివిధ ఆశ్రమాలకు చెందిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పాల్గొన్నారు. రెడ్ల ఘన చరిత్ర, వారి సేవాభావాలు, సామాజిక సేవలపై ఈ పుస్తకంలో ఉన్నాయన్నారు. తమ సంఘం అభివృద్ధికి అందరూ కలిసిగట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారానికై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

## గొప్ప మానవతావాది మదర్‌థెరిస్సా.... ; కరస్పాండెంట్ దూద్‌బాషా

- ఘనంగా మదర్‌దథరిస్సా జయంతి వేడుకలు



**కౌతాళం, ఆగస్టు26, ప్రభాతవార్త ;** గొప్ప మానవతావాది మదర్‌థెరిస్సా అని ప్రతిభ ఇంగ్లిష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ దూద్‌బాషా పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మండలకేంద్రమైన కౌతాళంలోని ప్రతిభ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో మదర్ థెరిస్సా జయంతి వేడుకలను కరస్పాండెంట్ దూద్‌బాషష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మదర్ థెరిస్సా చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. కోల్‌కత్తాలో మురికివాడలో జీవిస్తున్న అనాథలైన వారికి ఆమె సేవలు అందించిందన్నారు. మానవసేవే మాధవసేవ అని, ప్రతిఒక్కరికి సాయపడాలని పిలుపునిచ్చారన్నారు. ఆమె సేవలు మరువలేనివని కొనియాడారు. ఆమె అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు.

